5

# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

సంపుటి - 1 సంచిక - 358 ఆదివారం 9 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




## ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు

వారికి సెల్యూట్ చేస్తున్నా...ప్రధాని మోడీ వెల్లడి


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS


ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103








# ఢిల్లీ గడ్డపై బిజెపి జెండా

5లో

ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం

ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు

జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి

పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం

చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి

ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

## రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి



2లో

## మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి - ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు భట్టి వినతి

న్యూఢిల్లీ,పిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్లు ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన**మిగతాది** 2లో...




## మీసేవలో సవరణలకే అవకాశం

కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తులస్వీకరణ లేదు

అలాంటి ఉత్తర్వులుఏవీ జారీ చేయలేదు

పౌరసరఫరాలశాఖస్పష్టీకరణ రేషన్‌కార్డుల జారీనిఆపలేదు : ఎన్నికల సంఘం వివరణ



2లో.

# 30నెలల్లో మీరాలం బ్రిడ్జ

ప్రముఖ పర్యాటక ప్రాంతంగా బ్రిడ్జిని తీర్చిదిద్దాలి

90 రోజుల్లోబ్రిడ్జి డిపిఆర్‌ను సిద్ధం చేయాలి

గ్రేటర్ పరిధిలో చేపట్టినఅభివృద్ధి పనులపై అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



హైదరాబాద్ :పిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త): అత్యంత ప్రముఖ ప్రాంతంగా మీరాలం బ్రిడ్జిని తీ ర్చిదిద్దాలి. 90 రోజుల్లో మీరాలం చెరువు పై నిర్మిస్తున్న బ్రిడ్జికి సంబంధించిన డిపిఆర్‌ను పూర్తి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆ దేశించారు. 30 నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూ ర్తి కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్ప ష్టం చేశారు. మీరాలం చెరువుపై నిర్మిస్తు న్న బ్రిడ్జికి సంబంధించి అధికారులకు ము ఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీ హెచ్ఎంసీకి సం బంధించి గ్రేటర్ పరిధి లో చేపట్టిన అభివృద్ధి పనులపై సిఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చి న్నపిల్లలను దృష్టిలో ఉంచుకొని మీరాలం బ్రిడ్జి పరిసరాలను ఆహ్లాదకరంగా రూపొందించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ నిర్మాణంలో భాగంగా 2.425 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం అధికారులు మూ డు ప్రతిపాదనల ను చేశారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న కొ త్త ఫ్లై ఓవర్లపై మరింత లోతుగా అధ్యయ నం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. రోడ్ల వెడల్పుకు సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

ప్రస్తుతం జరిగిన సమీక్షకు సంబంధించి రెండు రోజుల్లో సమగ్ర సమాచారంతో రా వాలని సిఎం సూచించారు.ఈ సమీక్షలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ము న్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?



2లో.

బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం

క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు

తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్

# రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

## ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

**న్యూఢిల్లీ,,ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):** డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. 'రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం' అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు-రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు..! : తెలంగాణ బిజెపి ఆసక్తికర ట్వీట్



**హైదరాబాద్:ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):**
ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు ఇచ్చారని తెలంగాణ బిజెపి వ్యంగ్యాస్త్రాలు సంధించింది. తెలంగాణ బిజెపి తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా ఈ సెటైరికల్ ట్వీట్ చేసింది. గత రాష్ట్ర ఎన్నికల సమయంలో రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గాడిద గుడ్డు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిద గుడ్డును నెత్తిన పెట్టుకోని ప్రచారంలో పాల్గొన్న ఫోటోను విస్తృత ప్రచారం చేశారు.ఇప్పుడు అదే ఫోటోను బీజేపీ ఉపయోగించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ టి బిజెపి ట్వీట్ వేసింది. చేయి సింబల్ సైతం గుండు సున్నా చూపిస్తున్న విధంగా వీడియోలో కన్పిస్తోంది. ఈ ట్వీట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు 2025 సందర్భంగా బాలక్కుబుద్ధి, గుంపుమేస్త్రి కోసం ప్రత్యేక పాట అంటూ ఆ వీడియోను బిజెపి షేర్ చేసింది

# కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి మరీ తంతారు

### అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి : మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్,:సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తంతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలంగాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్లను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతారని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉందని తెలిపారు. కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.

# మీసేవలో సవరణలకే అవకాశం

**హైదరాబాద్:ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో ఆహారభద్రత(రేషన్) కార్డుల్లో మార్పుచేర్పులపై మాత్రమే ఈదఫా అవకాశం ఉంటుంది. ఇటీవల ప్రజలు ప్రజావాణి, గ్రామసభలు, ప్రజా పాలన సేవాకేంద్రాలకు అందిన ధరఖాస్తులను పరిశీలించాలని మాత్రమే మీ సేవా డైరెక్టర్‌కు లేఖ రాసినట్లు పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. అంతర్గతంగా ఉన్న ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రచారం జరిగింది. దాంతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అర్హత కలిగిన వారు కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవా కేంద్రాలను ఆశ్రయించడంతో గందరగోళం చోటుచేసుకుంది.దాంతో ఈ విషయం పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో శనివారం సాయంత్రం పౌరసరఫరాల శాఖ ఈ అంశంపై స్పందించి వివరణ ఇచ్చింది. ఈలోగా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలతో రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిలిచిపోయిందని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ అంశంపై కొత్త రేషన్ కార్డు లకు బ్రేక్ అంటూ వస్తున్న వార్తలపై ఎన్నికల కమిషన్ అధికారికంగా వివరణ ఇచ్చింది. ఆ వార్తలు నిజం కాదని పేర్కొంది. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను, వాటిలో మార్పులు, చేర్పులను నిలిపివేస్తున్నట్లుగా ఎన్నికల ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని తెలంగాణ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సి.సుదర్శన్ రెడ్డి ప్రకటన జారీచేశారు.

# కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

**బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం**
**క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి**
**ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు**
**తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):**సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్థ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే
గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు.
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

# మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

**(మొదటి పేజి తరువాయి)**



రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ్గ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ్గ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ

### - కె.యు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి




**వరంగల్ బ్యూరో**
**ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్‌కాకతీయ విశ్వవిద్యాలయంలో శనివారం కేయు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి, కే.యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, కేయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ టి.మనోహర్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరించారు. రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమం మార్చి 21, 22 తేదీలలో నిర్వహించనున్నట్లు కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాపరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత సమాజంలో సంకీర్ణ రాజకీయాలు, ప్రజాస్వామ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ కేయూ రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. భారత దేశంలో 1960 చివరి దశకం నుండి నేటి 2025 వరకు ప్రాంతీయ పార్టీల భాగస్వామ్యంతో సంకీర్ణ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది భారత సమాఖ్య స్ఫూర్తిని మరింత పెంపొందిస్తుందన్నారు. ప్రజాస్వామ్యం, జాతీయ ప్రభుత్వాలకు మూల స్తంభాలుగా ప్రస్తుత ప్రాంతీయ పార్టీలు కీలకంగా మారాయన్నారు. ప్రస్తుత రాజకీయ పొత్తులు ప్రాంతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో కొనసాగుతున్నాయని చెప్పారు. జాతీయ కూటమి ప్రభుత్వాల్లో ఎక్కువ వాటాను కలిగి ఉన్న ప్రాంతీయ పార్టీలు తమ ప్రాంతీయ ప్రయోజనాలే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయని వివరించారు. కానీ ఇటీవలి రాజకీయ పొత్తులు దేశ ఫెడరలిజం, ప్రజాస్వామ్య సమగ్రత యొక్క స్ఫూర్తిని పెంపొందించడం కంటే అధికారాన్ని సాధించడమే ముఖ్యంగా కనిపిస్తోందన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రాంతీయ పార్టీలు రాజకీయ అధికార ప్రభావంతో పాటు, రాజకీయ నిర్మాణాలు, జాతీయ అభివృద్ధిపై వాటి ప్రభావం గురించి చర్చించడం చాలా కీలకం అన్నారు.




### యూజీసీ సహకారంతో రెండు రోజుల సెమినార్

ప్రస్తుతం దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా ప్రభుత్వాలు కొనసాగలేని స్థితి కనబడుతున్నదని రాజనీతి శాస్త్ర విభాగా అధిపతి సంకినేని వెంకటయ్య అన్నారు. కేయూలో ఐ.సి.ఎస్. ఎస్.ఆర్. న్యూఢిల్లీ, తెలంగాణ హయ్యార్ ఎడ్యుకేషన్ కౌన్సిల్(టిజిసిహెచ్ఈ) కె.యు.యూజీసీ సహకారంతో 2 రోజుల పాటు నిర్వహించే జాతీయ సదస్సుకు విద్యార్థులు, పరిశోధకులు, మేధావులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సంజీవ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, రీసెర్చ్ స్కాలర్స్ బి.నరసింహారావు, కేతపాక ప్రసాద్, రూబీనా, కల్లేపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త TELTEL/2023/87607
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక
ఆదివారం 9 ఫిబ్రవరి 2025

# జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మీ సస్పెండ్

## - ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి



**వరంగల్ క్రైం/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా రవాణా అధికారి గంధం లక్ష్మి విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని నిర్ధారిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం లక్ష్మీను విధుల నుండి సస్పెండ్ చేస్తూ, రాష్ట్ర రవాణా కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించింది. అదే కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. శోభన్ కుమార్ కు వరంగల్ డిటిఓ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వారికి పూల మొక్కను అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రత్యామ్నాయ పంటలతో రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చు

## - పంట సాగుపై ముగిసిన వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం




**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):** ఆత్మ వరంగల్ సౌజన్యంతో, కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు వద్ద నూనె గింజలు, మొక్కజొన్న, ఆయిల్ పామ్ సాగుపై కొనసాగుతున్న వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం 6వ, రోజుతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నూనె గింజ పంటలు, ఆయిల్ పామ్ పంటలపై శిక్షణ ప్రాముఖ్యతను సంతరించుకుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఈ పంటలను సాగు చేసుకుని, రైతుల యొక్క నికర ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. సూచించబడిన సాగు ప్రత్యామ్నాయ పంటలని తెలియజేశారు. డాక్టర్ సి. హెచ్.సౌమ్య సేద్య విభాగ శాస్త్రవేత్త 6 రోజుల శిక్షణ కార్యక్రమంలోని ముఖ్య అంశాలను తెలియజేశారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. చివరిగా గ్రామ యువతకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రాజు, గ్రామీణ యువత, కెవికె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు దయాకర్ రావు ఆశీర్వాదం



**రాయపర్తి/ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామం బాలాజీ తండా కు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ వెంకన్న కూతురు వెన్నెల - తరుణ్ వివాహ వేడుకలో శనివారం రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు,మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్ నాయక్,కర్నూరి రత్నాకర్ రెడ్డి,చందు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**రాయపర్తి/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు సురేందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురైనారు. హైదరాబాద్ హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం సమాచారం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వారిని పరామర్శించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు ఈధులకంటి రవీందర్ రెడ్డి, చిర్ర మల్లయ్య, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు వనజారాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రాయపర్తి/ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):** తమతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకొని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాలమిత్రునీ కుటుంబానికి శనివారం తన తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన చెడుపాక దయాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా 2002 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు ఓరిగంటి నాగరాజు,బాధవత్ వీరు నాయక్,పెదగాని భరత్,కన్నెకంటి ప్రసాద్ లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 12000 రూపాయలు ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగపురి సోమయ్య గౌడ్. తాళ్ల పెల్లి సంతోష్ గౌడ్. తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి.భూక్య జగన్. పసునూరి యాకుబ్ రెడ్డి. చెడుపాక యాకయ్య,తాళ్లపల్లి మల్లేష్ గౌడ్,ఓరుగంటి చంద్రయ్య,ప్రభాకర్,యాకయ్య,యాకోబు.భువన్ తదితరులు పాల్గొన్నారు.


# తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలి

## - కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి సమర్పించిన జర్నలిస్టులు



**భూపాలపల్లి/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం సమర్పించారు. భూపాలపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కులం, నివాసం, ఆదాయం సర్టిఫికెట్ల జారీ విషయంలో ఆలస్యం కావడం, మీసేవ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఓ జర్నలిస్ట్ వార్త కథనాన్ని ప్రచురించారు. ఆ సమస్యను పరిష్కరించాల్సిన తహశీల్దార్ కథనం రాసిన జర్నలిస్టును కార్యాలయానికి పిలిచి బెదిరింపులకు గురిచేసినట్లు వినతిపత్రం ద్వారా తెలిపారు. జర్నలిస్టులు ఇచ్చిన వినతి పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎస్. యూ.జే.ఐ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులంటే ప్రజలకు సేవలందించాల్సిన బాధ్యులన్న సంగతి ప్రభుత్వ అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు సరైన సమయంలో సేవలు అందక ఇబ్బంది పడుతున్నారని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త కథనాలు ప్రచురించడం జర్నలిస్టు బాధ్యత అన్నారు. ప్రజల సమస్యలను గుర్తు చేస్తూ కథనాన్ని ప్రచురితం చేస్తే, సమస్యపై ప్రతిఘటించాల్సిన అధికారి జర్నలిస్టును బెదిరింపులకు గురి చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు భూపాలపల్లి జిల్లాలో మరోసారి పునరావృతం కాకుండా తహశీల్దార్ పై చర్యలు తీసుకుంటూ, చర్యలు చేపట్టాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, టెంజు అధ్యక్షులు కొంకుల సాంబయ్య, బండారి రాజు, పల్నాటి రాజు, కనుకుల దేవేందర్, కార్నూరి సతీష్, సంగెమ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించడానికే స్ఫూర్తి కార్యక్రమం










**వరంగల్/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచన మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేలా జిల్లాలో మొదటిసారిగా వినూత్న రీతిలో స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల, వసతి గృహాల బాల బాలికలతో స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఎదురయ్యే సమస్యలు, పోటీతత్వం, అడ్డంకులు, సవాళ్లు, ఊహించని పరిస్థితులు, ఒత్తిడిలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి, సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని, ఈ స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు వివరించారు. దశలవారిగా జిల్లాలోని అన్ని మండలాల్లో స్ఫూర్తి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను, ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి, వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన 14 మంది వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్స్, రిటైర్డ్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట





**తల్లాడ/పిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి స్థలదాత రెడ్డెం వీర మోహన్ రెడ్డి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఆస్థాన పండితులు రామడుగు నరసింహ చారి విచ్చేసి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ విశ్వా న్ని శాసించిన విశ్వకర్మ కాలజ్ఞాన రచన కర్త శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహావిష్కరణ ఎంతో మనోతనమైందన్నారు. విశ్వకర్మ కులంలో పుట్టిన మనం ఎంతో అదృష్టవంతులమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణ,కోశాధికారి గంటల వెంకటాచారి,ఉపాధ్యక్షులు ఇందు రవి, జాయింట్ సెక్రెటరీ సంబోజు పరిపూర్ణాచారి,వ్యవస్థాపక అధ్యక్షులు బాజోజు శేష భూషణం,గౌరవ సలహాదారులు ఇందోజు బ్రహ్మయ్య, బండారు వీరబ్రహ్మం,తాటికొండ సత్యనారాయణ, కొక్కొండ సత్యం, కొక్కొండ నరసింహ చారి,కొక్కొండ వీరభద్రా చారి,సుబ్రమణ్యం,కొక్కొండ వాసు, బండారు భాస్కర్,మల్లెల వెంకట చారి,మహిళ సంయుక్త కార్యదర్శి తాటికొండ పద్మావతి, కత్తరోజు సునీత తదితర విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు తగిన ప్రాధాన్యతనివ్వాలి

## - డిఆర్వో వై.వి.గణేష్



**హనుమకొండ బ్యూరో/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):** వయో వృద్ధులకు తగిన ప్రాధాన్యతను తప్పనిసరిగా ఇవ్వాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి వయోవృద్ధుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్ మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించడం, వారి సంక్షేమం కోసం జిల్లా అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వయోవృద్ధులకు ప్రాధాన్యత, ప్రత్యేక సేవలు అందించాలన్నారు. ప్రతి గురువారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయోవృద్ధుల కోసం ప్రత్యేక ఓపీ సేవలను అందించాలన్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేటప్పుడు వయోవృద్ధులకు కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకులలో వయోవృద్ధులకు ప్రత్యేక క్యూలైన్, ప్రాధాన్యతతో కూడిన సేవలను అందించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం -2007 పై ప్రత్యేక అవగాహన సదస్సులను జిల్లా మండల స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయోవృద్ధుల కోసం ఉచిత న్యాయ సేవలను సంస్థ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, జిల్లా ఆసుపత్రుల నిర్వహణ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తార్ అహ్మద్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవి కృష్ణ, వయోవృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ అనితారెడ్డి, తీరాల యుగేందర్, దామెర నర్సయ్య, కొండ బత్తుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):
వరంగల్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చైర్ పర్సన్ హెూదాలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ లతో కలిసి జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పర్యాటక రంగం అభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలు కలవని, ఆ దిశగా పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వలన పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లాలోని మొగిలిచర్ల గ్రామంలో ఏకవీర దేవాలయాన్ని ప్రణాళిక బద్ధంగా పునరుద్ధరణ చేసి యునెస్కో లో గుర్తింపు పొందే స్థాయికి తీసుకోరావాలన్నారు. దీనికిగాను రెవెన్యూ, పురావస్తు శాఖ, కూడా అధికారులు, చరిత్రకారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏకవీర దేవాలయం పునరుద్ధరణకు చెప్పట్టాల్సిన పనులు, కావలసిన నిధులపై సవివరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.దేవాలయ ప్రాంతాన్ని రెవిన్యూ శాఖ హద్దులను ఏర్పాటు చేసినందున చెట్లతో గ్రీన్ ప్రహరీని ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాన్ని చదును చేసి, పురాతన బావిని పరిశుభ్రం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏకవీర దేవాలయం సమీపంలో ఉన్న ప్రాశస్త్యం గల వివిధ రకాల 55 శిల్పాలను దేవాలయ ప్రాంగణంలోకి తరలించి శిల్పాల పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గల 20 ప్రాంతాలలో 5 ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పాకాలలో బోటింగ్, బట్టర్ ఫ్లయ్ పార్క్, కాటేజ్ లు ఏర్పాటు చేసి ఇప్పటికే ఎకో టూరిజం గా అభివృద్ధి చేయడం జరిగిందని, వివిధ రకాల పక్షులతో ప్రత్యేకంగా పక్షుల పార్క్, పురావస్తు శాఖ మ్యూజియం కూడా ఏర్పాటు చేసి మరింత బలోపేతానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగం ప్రోత్సహిస్తున్న హెూమ్ స్టేలో భాగంగా పాకాల సమీపంలో కోయ తెగ ఉన్న గ్రామాన్ని గుర్తించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిల్పారామం ఏర్పాటు 3 నుండి 5 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ప్రతీ పర్యాటక ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటు చేసిన సుమారు 500 యువ టూరిజమ్ క్లబ్ లకు పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంటాక్ట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, అటవీ, గిరిజన సంక్షేమ, జిడబ్ల్యూఎంసి, శాఖల అధికారులు, చరిత్రకారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ భాదితుల పట్ల ప్రధాని మోదీ శ్రద్ధ చూపాలి

## - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్





తల్లాడ/పిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):
అమెరికాలోని భారతీయ భాదితుల పట్ల ప్రధాని మోదీ శ్రద్ధ చూపాలని తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అన్నారు. శనివారం
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , అధ్వర్యంలో డోనాల్డ్ ట్రంప్ దురహంకారానికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్బంగా కాపా సుధాకర్ మాట్లాడుతూ అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులుగా పేర్కొంటూ ట్రంప్ ప్రభుత్వం అవమానకర రీతిలో వ్యవహారిస్తోందని వారు ఆరోపించారు. వీసాలు లేవన్న కారణంగా అమెరికా నుంచి భారత్ కు తీసుకువచ్చినవారి చేతులకు బేడీలు వేయడం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దురహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు..భారత ప్రజల పట్ల అమెరికా అవమానకరంగా ప్రవర్తిస్తే దేశ ప్రధాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు..కేంద్ర వైఫల్యం కారణంగానే 104 మంది భారతీయులను ట్రంప్ ప్రభుత్వం పంపివేసిందని ఆరోపించారు.భారతీయ భాదితుల పట్ల ప్రధాని మోదీ చొరవ చూపి వారికి తగిన సహాయ సహకారు అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్, కాపా మహేష్, షేక్ జమాల్, బుజ్జిబాబు, గుండ్ల వెంకటేశ్వర్లు, ఇసినేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సోనాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకొన్నా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్


## -బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీంరావ్ పాటిల్



బోథ్ /ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):
సోనాల మండలప్రజల గుండెల్లో చెరగని ముద్ర బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిలిచి పోయడాని బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీంరావ్ పాటిల్ అన్నారు. శనివారం మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ హయాంలోనే సోనాల మండలాన్ని చేయాలని ప్రతిపాదన పెట్టారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారం వల్ల సోనాల మండలాన్ని సాధించుకున్నామన్నారు. ప్రజలకు అందుబాటులో, ప్రజా ప్రయోజనాల కోసం కొత్త జిల్లాలతోపాటు, మండలాలను ఏర్పాటు చేయాలని మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ఆలోచన ఎంతో ఉన్నత మైందని వివరించారు. సోనాల మండల సాధనలో సాధన సమితి,కమిటీ , ప్రజా ప్రతినిధుల ఆకాంక్ష నెరవేరిందన్నారు. సోనాలి మండలంలో 12 గ్రామపంచాయతీలు , ఐదు ఎంపిటిసి స్థానాలు తో కూడిన అద్భుతమైన మండల వ్యవస్థ ఏర్పాటు కోసం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృషి, బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే సాధ్యమైందనితెలిపారు. ఈ సందర్బంగా ఆదివాసి గిరిజన ప్రజలు హరిశం వ్యక్త పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, సుధీర్ రెడ్డి చిన్నయ్య, అభిలష్ సోమన్న ,హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

## -కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్



కల్లూరు సిటీ /ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ మంత్రి పోగులేటి శ్రీనివాస్ ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం కల్లూరు మండలంలో డాక్టర్ రాధాకృష్ణమూర్తి హాస్పిటల్ రోడ్డు ప్రాంతానికి చెందిన కాలసాని బురిబాబు,నాగేశ్వరమ్మ ల కుమార్తె వివాహం శుక్రవారం జరగగా, శనివారం పొంగులేటి, మువ్వా ప్రధానా అనుచరుడు కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ పెళ్లి కుమార్తె నివాస గృహానికి వెళ్లి, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి వారికీ రూ 10, 000 ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ షేక్ అఫ్రోజ్, కాలసాని విష్ణు, మరీదు మురళి , దామల నరేష్ , ఉబ్బన అనిల్ , మెట్ల కార్తీక్ , అమ్ము, ఎనుముల సాయి , కిషోర్ , ఫిరోజ్ , రాంబాబు , ఎనుముల నరసింహారావు , మహమ్మద్ హర్ష , మోబిన్ , రామారావు తదితరులు పాల్గొన్నారు.

# లాసెట్, ఇసెట్ షెడ్యూల్ విడుదల

## మార్చి 1 నుంచి లాసెట్,
## మార్చి 3 నుంచి ఇసెట్ దరఖాస్తులు

హైదరాబాద్ :
రాష్ట్రంలో న్యాయ విద్యలో ప్రవేశాలకు నిర్వహించే టిజిలాసెట్, పిజిఎల్సెట్, లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజిఇసెట్ పరీక్షల షెడ్యూల్ను ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. లాసెట్, ఇసెట్ నిర్వహణకు శనివారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన ఆయా సెట్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయా సెట్ల షెడ్యూల్ను ప్రకటించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఒయు వైస్ ఛాన్సలర్ మొలుగరం కుమార్, లాసెట్ కన్వీనర్ విజయలక్ష్మి, ఇసెట్ కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.లాసెట్, ఇసెట్ ప్రవేశ పరీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది.లాసెట్ పరీక్షకు ఈనెల 25వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసి, మార్చి 1 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తు సమర్పణకు ఏప్రిల్ 15 చివరి తేదీ. జూన్ 6వ తేదీన ఉదయం 9.30 నుంచి 11 వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2 వరకు మూడేళ్ల ఎల్ఎల్బి, సాయంత్రం 4 నుంచి 5.30 వరకు ఐదేళ్ల ఎల్ఎల్బి, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష జరుగనున్నది. అలాగే లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజి ఇసెట్ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. ఈ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ను ఈ నెల 25న విడుదల చేసి, మార్చి 3 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 19 వరకు విద్యార్థులు దరఖాస్తులు సమర్పించవచ్చు. మే 12న ఇసెట్ పరీక్ష జరుగనున్నది.

# కోట చెరువు శుద్ధీకరణ చర్యలపై సమీక్ష

## - వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ బ్యూరో/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జీ టి) ఆదేశాల మేరకు కోట చెరువు శుద్ధీకరణకు చేపట్టిన చర్యలపై శనివారం కలెక్టరేట్ విసి కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్ బల్దియా రెవెన్యూ అధికారులతో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని కోట చెరువులో వ్యర్థాలు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని, జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశించారు. ఈ మేరకు కోట చెరువుసుందరికరణ, ఫెన్సింగ్, ఎఫ్ టి ఎల్ హద్దుల ఏర్పాటు, బండ్ బలోపేతం కొరకు తీసుకొన్న చర్యలపై ఈ నెల 25న విచారణ జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకుని నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయ లక్ష్మి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

## - జిల్లాస్థాయి యువజన క్రీడోత్సవాల ముగింపు
## - గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల అందజేత



**వరంగల్ క్రైం/ఫిబ్రవరి 8(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా ఓ సిటీ మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి యువజన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ హాజరైనారు. యువజన క్రీడ ఉత్సవాల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. వాలీబాల్ పురుషుల విభాగంలో గీసుకొండ మొదటి బహుమతి ప్రధానం చేశారు. కబడ్డీ మహిళా విభాగంలో భాగంగా నర్సంపేట మొదటి బహుమతి, రెండో బహుమతి గీసుకొండకు వచ్చింది. రన్నింగ్, షటిల్ సింగిల్ నర్సంపేటకు వచ్చింది. అనంతరం వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, మానసిక ఉల్లాసానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడతాయని, యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రీడల్లో రాణించిన వ్యక్తులను స్ఫూర్తిదాయకంగా తీసుకొని, భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, పిఈటిలు జలగం రఘువీర్, శ్రీనివాస్, భాష సమ్మయ్య సుభద్రా సురేష్, భిక్షపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చార్టెడ్ అకౌంటెంట్ పట్టా అందుకున్న మర్రి శ్రీనివాస్



**రాయపర్తి/ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఓ నిరుపేద రైతు కుటుంబ యువకుడు చార్టెడ్ అకౌంటెంట్ విద్యాభ్యాసం పూర్తి చేసుకొని శనివారం హైదరాబాదులో చార్టెడ్ అకౌంటెంట్ కాన్విగేషన్ పట్టాను అందుకున్నారు.మర్రి లక్ష్మి - వెంకటేశం ల కుమారుడైన శ్రీనివాస్ గ్రామీణ ప్రాంతంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని హైదరాబాద్ లోని ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ లో నాలుగేళ్ల సిఏ కోర్సును పూర్తి చేసుకుని ఇన్స్టిట్యూట్ సారథ్యంలో జరిగిన గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన వేడుకల్లో కాన్విగేషన్ పట్టాను అందుకున్నారు. సందర్భంగా రాయపర్తి లో శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి గురుంచి మాట్లాడే అర్హత సుధీర్ రెడ్డి కి లేదు



రాయపర్తి/ఫిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై తప్పుడు మాటలు మాట్లాడే అర్హత బిల్లా సుధీర్ రెడ్డి కి లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు దయన్న పక్కన ఉన్నావనే నీకు మర్యాద ఇచ్చాము,తప్ప నువ్వు రాయపర్తి మండలానికి ఒరగబెట్టింది ఎంలేదని అన్నారు.బ్లాక్ మెయిల్ రాజకీయాలు బెదిరింపు రాజకీయాలు తప్ప నీకు ఎం తెలుసనీ అన్నారు.మచ్చలేని నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి లితాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రా%శీ%చందర్, రాయపర్తి గ్రామ ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిన్నల ఉప్పలయ్య, మర్రి వెంకటేశం, చిన్నల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం


### బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్భంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

# మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

### ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య



ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు

# వారికి సెల్యూట్ చేస్తున్నా...

### ప్రధాని మోడీ వెల్లడి



ఢిల్లీ ఓటర్లు అభివృద్ధి కోరుకుంటున్నారని, అందుకే బిజెపికి పట్టం కట్టారని, ఇక అభివృద్ధి బాధ్యత తమదని ప్రధాని మోడీ అన్నారు. 27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన దిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ అన్నారు. 'అభివృద్ధి, సుపరిపాలన విజయం సాధించాయి. ఈ భారీ విజయం కోసం నిర్విరామంగా పనిచేసిన కార్యకర్తల పట్ల గర్వంగా ఉంది. దిల్లీ అభివృద్ధికి, ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇస్తున్నాం. అలాగే భారత్ అభివృద్ధిలో దిల్లీ ముఖ్యపాత్ర పోషించనుంది. ఇక్కడ ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో ముందుకు వెళతాం' అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. 70 స్థానాలున్న దిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది.

### ఈ విజయంతో మోదీపై ప్రజలకు ఉన్న

# విశ్వాసం మరోసారి రుజువైంది

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ విజయంతో ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందని అన్నారు. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోదీ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమని జనసేనాని పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయని తెలిపారు. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని ఢిల్లీ ప్రజలు విశ్వసించారని పవన్ పేర్కొన్నారు. హోంమంత్రి అమిత్ షా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధాని శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలకు ప్రజల మెప్పు ఉందని, నేటి విజయానికి అదే కారణమని పవన్ చెప్పారు. మోదీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం అని పేర్కొన్నారు. ఈ గెలుపులో భాగస్వామ్యులైన వారందరికీ జనసేనాని అభినందనలు తెలియజేశారు.

# ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నాం

### :రాహుల్ గాంధీ



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నామని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు, తమ పార్టీకి ఓటు వేసిన ఓటర్లకు రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలిపారు. కాలుష్యం, ద్రవ్యోల్బణం, అవినీతి పైనా... ఢిల్లీ అభివృద్ధి కోసం, ఢిల్లీ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఢిల్లీ గడ్డపై బిజెపి జెండా

**ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం**

**ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు**

**జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి**

**పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం**

**చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి**

**ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ**



**న్యూఢిల్లీ,,పిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

# శీష్‌మహహల్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి



**ఆమ్ ఆద్మీకి అద్దాల మేడ ఎలా అంటూ విమర్శలు**

**అవినీతి వ్యతిరేక ఉద్యమంతో రాజకీయాల్లోకి కేజ్రీవాల్**

**అన్నా హజారే సూచనలు సైతం పాటించని నైజం**



Image tweeted by @TajinderBagga

**న్యూఢిల్లీ,,పిబ్రవరి8(జర్నలిస్ట్ వార్త):** : 2011 దిల్లీ జంతర్‌మంతర్.. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నాహజారే దీక్ష.. ఆ వేదికపై కళ్లద్దాలు పెట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్న ఒక మధ్యవయస్కుడు మీడియా దృష్టిలో పడ్డాడు. మధ్యతరగతికి ప్రతిబింబంగా ఉన్న ఆయనే అరవింద్ కేజ్రీవాల్. అన్నా హజరే ఉద్యమంతో ఎదిగి అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించాడు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజ్రీవాల్ కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయన సారథ్యంలో ఏర్పడిన ఆమ్‌ఆద్మీ పార్టీకి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజ్రీవాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీని నెలకొల్పి దిల్లీ అంటే ఆమ్ ఆద్మీకి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో ఆమ్‌ఆద్మీ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ అదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చజరిగింది. సంప్రదాయ రాజకీయపక్షాలన్నీ అవినీతితో ఉన్నవని ఆరోపించిన కేజ్రీవాల్ అందుకు భిన్నంగా పార్టీ నిర్మాణం ఉంటుందని ప్రకటించినా ఆచరణలో విఫలమయ్యాడు. దిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం భాజపాకు ఆయుధమైంది. విపక్షాలు ఇదే అంశాన్ని భారీ ఎత్తున ప్రచారం చేశాయి. దిల్లీ ఓటర్లలో ఎక్కువమంది విద్యాధికులు కావడంతో ఈ అంశాన్ని గుర్తించారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. హరియాణా ప్రభుత్వం యమునానది నీటిని విషంగా మార్చి సరఫరా చేస్తుందన్న ప్రచారం పనిచేయలేదు. ప్రధాని మోదీ తాను ఆ నీటినే తాగుతానని ప్రచారంలో స్పష్టం చేశారు. దీంతో కేజ్రీవాల్‌ను ఓటర్లు నమ్మలేదు. హరియాణా సీఎం సైనీ సైతం ఆ నీటిని తాగి చూపించడంతో కేజ్రీవాల్ ఆరోపణలకు హేతుబద్ధత లభించలేదు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ స్థానే ఆమ్‌ఆద్మీపార్టీని తీర్చిదిద్దాలని కేజ్రీవాల్ ఆశించారు. దీంతో 2014 ఎన్నికల్లో ఏకంగా వారణాసిలో భాజపా పీఎం అభ్యర్థి నరేంద్రమోదీపై పోటీచేసి దారుణమైన ఓటమి చెందారు. అనంతరం కొన్నిరాష్ట్రాల్లో లభించిన ఓట్ల శాతంతో ఆమ్‌ఆద్మీని దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా రూపొందించాలని అనుకున్నారు. అయితే ఆందుకు మోడల్‌గా దిల్లీని రూపొందించలేదు. పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్, భాజపా విడిపోవడం కాంగ్రెస్ ప్రభావం తగ్గిపోవడంతో ప్రత్యామ్నాయంగా అక్కడి ఓటర్లు ఆమ్‌ఆద్మీని ఎన్నుకున్నారు. కానీ శాంతి భద్రతల సమస్యతో పాటు మాదక ద్రవ్యాలను అరికట్టకపోవడం...తదితర అంశాలతో దిల్లీలో ఉన్న పంజాబ్‌కు చెందిన ఓటర్లు భాజపాకు ఓట్లు వేశారు.